# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు

## జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:**సంగారెడ్డి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్టు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. కొండాపూర్ మండలం మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరును క్షుణంగా చూశారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులకు మంచినీటి సమస్య గాని టాయిలెట్ సమస్య గాని ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఉండాలని అలాగే పరీక్ష కేంద్రంలో టేబుల్స్ చేర్స్ అన్ని క్షుణంగా పరిశీలించి చూసారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పకడ్బంది గా సాగుతున్నందున క్షుణంగా పరిశీలించి జిల్లాలోని అన్ని కేంద్రాలను పరిశీలిస్తున్నామని ఆమె తెలిపారు. ఏ స్కూల్లో అయినా ఇబ్బందులు కలిపితే వెంటనే జిల్లా కలెక్టర్ లేదా ఆర్డిఓ ఆఫీసులో, లేదా డీఈఓ ఆఫీస్‌లో తెలపాలని ఆమె సూచించారు.పోలీసుల ప్రహరీలో జరుగుతున్నటువంటి పరీక్షలను పగలబందిగా జరిగేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# దేవాలయ అభివృద్ధికి సహకరిస్తానన్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్రా, చర్లపల్లి (వాస్తవ తెలంగాణ న్యూస్):** దేవాలయ అభివృద్ధి కోసం తన సహకారాన్ని అందిస్తానని చర్ల పెల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తెలిపారు. శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు టెంపుల్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# కొద్దిపాటి వర్షానికి నదిని తలపిస్తున్న శంకర్పల్లి పతేపురం బ్రిడ్జ్....

## అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి అని డిమాండ్ చేసిన వాన దారులు




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:**రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ బ్రిడ్జి కింద కొద్దిపాటి వర్షానికే నదిని తలపిస్తూ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది అధికారులు వెంటనే స్పందించే శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు, వివరాలు శంకర్పల్లి మున్సిపల్ పరిధి లో ఉన్న పద్ధతిపురం బ్రిడ్జ్ క్రింద రోడ్డు మొత్తం డౌన్లో ఉండటంతో వర్షపు నీరు ఎటు పోయే పరిస్థితి లేక రోడ్డుపైన నిలిచిపోవడంతో వాన దారిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఇలాంటి కొద్దిపాటి వర్షానికి పరిస్థితి ఎలా ఉంటే భారీ వర్షాలకు ఎలాంటి పరిస్థితులు ఉంటాయో అని అటు వెళ్లే వాహనదారులు భయపడుతూ అధికారులను వెంటనే స్పందించి దీనికి శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు.

# మానవత్వం నిజాయితీ చాటుకున్న మహిళా కానిస్టేబుల్




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:**సంగారెడ్డి జిల్లాలోని పోలీస్‌స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ మమత తన నిజాయితీని మానవత్వాన్ని చాటుకున్నారు. ఆమె స్కూటీపై డ్యూటీ అయిపోగానే స్కూటీపై ఇంటికి వెళ్తుండగా , సంగారెడ్డి లోని ప్రభుత్వ ఐటిఐ వద్ద సెల్ఫోన్ కనిపించింది. ఆ సెల్ ఫోన్ ను తీసుకొని పోలీస్ స్టేషన్కు వెళ్లి టెక్నికల్ సపోర్ట్ ఆధారంగా పేరు తీసుకున్నారు.జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం జరిగినటువంటి ఈ సంఘటనలో అదనపు ఎస్పీ సంజీవరావు చేతుల మీదుగా సెల్ఫోన్ అందించడం జరిగినది.సెల్‌ఫోను మరిపల్లి మండలం నరసాపూర్ తండాకు చెందినటువంటి సెల్ ఫోన్ కాగా అతనిని పిలిపించి. సంగారెడ్డి ఎస్పి సంజీవరావు చేతులమీదుగా తండాకు చెందిన భవ్యకు సెల్ ఫోను అందజేయడం జరిగినది. ఉద్యోగాలు చేస్తూ చాలామంది ఉంటారు కానీ ఇలాంటి నిజాయితీ చాటుకునే వాళ్ళు తక్కువ మంది ఉంటారని ఎస్పీ సంజీవరావు తెలిపారు. ఉద్యోగం చేస్తూ సెల్ఫోన్ దొరికిన అంకితభావంతో నిజాయితీతో సెల్ఫోన్ తెచ్చి ఆ యొక్క సెల్ ఫోన్ వారికి అందజేయడం కానిస్టేబుల్ యొక్క వృత్తికి ఆమె నిజమైన న్యాయం చేసిందని అదనపు ఎస్పీసంజీవరావు తెలిపారు ప్రతి మనిషిలో ఇలాంటి నిజాయితీ ఉంటే మన సంస్కృతి ఎక్కడ పోయినా చెదిరిపోదని ఆయన తెలిపారు.

# మాజీ కౌన్సిలర్ బదనపురం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించినా మల్లారెడ్డి...



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బదనపురం శ్రీనివాస్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యు లను మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమం నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి టిఆర్ఎస్ ప్రెసిడెంట్ తేల్ల శ్రీధర్ ,మాజీ కౌన్సిలర్ సబితా ఆంజనేయులు గౌడ్, అనంతరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సంపత్ నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధి దారులకు సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల సీఎం సహాయనిధి నుండి (సి ఎం ఆర్ ఎఫ్)ని మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.బాచుపల్లి, కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 132, 131, 128, 127 డివిజన్ల లోని చెందిన వాసులు వెంకటేష్ గౌడ్ , ఆవుల సత్తి రెడ్డి, అనిరుద్ లాల్, ఆవుల శోభ, శారదా, గోపాల రావు,ఊరడి రాములు, అన్నపూర్ణ, కులకర్ణి ప్రవీణ గార్లకు రూ. 60,000/- మరియు రుషి రాజ్ కి రూ. 39,000/- సీఎం ఆర్ఎఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ వీరేందర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కందాడి సుదర్శన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, ప్రసన్న కుమార్, జెస్సి పాల్, రాజి రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి,వెంకటేష్, గోపాల్‌రావు, కాయుమ్ పషా, తిరుపతి, మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:**సంగారెడ్డి జిల్లా లోని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేస్తున్న కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసినందుకు సిఐటియు ఆధ్వర్యంలో సంగారెడ్డి కొత్త బస్టాండ్ ముందు శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు, మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ప్రజల గొంతు నొక్కాలని చూస్తున్నారని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా కార్మికులకు గాని ఇలాంటి అని కలగ కుండా చేయవలసి ఉందని ఇలాంటి సందర్భంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసినందుకు ముందుగానే అరెస్టు చేయడం ఏమిటని ఆయన పోలీసు వారికి డిమాండ్ చేశారు. అరెస్టులతో అన్ని కంపెనీలను మూసేయ డమా మరి కంపెనీలలో చేసే కార్మికులు ఏమి కావాలని కంపెనీలను ముంచుదామని ఉందా ప్రభుత్వానికి కార్మికుల వైపు చూపాలని ఉందా అనేది అర్థం కాకుండా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. అక్కడ ఆశ వర్కర్లు గాని కంపెనీలు చేసే కార్మికులు గాని, ఇతర అంగన్వాడీ టీచర్లు గానీ ఎన్ని రోజులు నుంచి పని చేసిన వారికి సరియైన వేతనం ఇవ్వకుండా అన్ని విధాల ప్రభుత్వమే సుతున్నదని ఆయన ఎద్దేవో చేశారు ప్రతి కంపెనీలలో 26 వేలకు తక్కువ లేకుండా జీతాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేయడం జరిగినది. ఇలాంటి అప్పుడు అరెస్టులు చేసి ఎల్లకాలం పొద్దు గడ పడం కాదు కుండా మేము పెట్టినటువంటి ఎజెండాను తొందం˘లోనే చేసి చూపించాలని ఆయన డిమాండ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మల్లేశం,కార్యదర్శి సాయిలు,ఉపాధ్యక్షుడు బాగారెడ్డి, నాయకులు దత్తు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్న తోటకూర శ్రీకాంత్






**కాప్రా (వాస్తవ తెలంగాణ న్యూస్):**హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో తోటకూర శ్రీకాంత్ అందరికీ సుపరిచితమే ప్రస్తుతం జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ గా కొనసాగుతున్న తోటకూర శ్రీకాంత్ ఎస్సీలకు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వం దృష్టికి అనేక విధాలుగా తీసుకెళ్తున్నాడు సమస్యలు పరిష్కారం చేయడం కోసం అహర్నిశలు పోరాటం చేస్తున్నాడు. అంతేకాకుండా అందరి సమస్యలు తమ సమస్యలుగా పోరాడుతున్నాడు. అంతేకాకుండా బడుగు బలహీనవర్గాలకు తన సమస్ఫూర్తితో పోరాటం చేసి విజయం సాధిస్తున్నాడు. అంతేకాకుండా తోటకూర శ్రీకాంత్ యొక్క రాజకీయ ప్రస్థానం ఆయన ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని అతను ఎక్కడ ఏ పార్టీలో ఉన్నా అక్కడే తోటకూర శ్రీకాంత్ ప్రయాణం కొనసాగిస్తున్నాడు. క్రితం రేవంత్ రెడ్డి టిడిపిలో ఉన్నప్పుడు శ్రీకాంత్ కూడా టిడిపిలో ఉన్నాడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కు రాగానే శ్రీకాంత్ కూడా వచ్చాడు తోటకూర శ్రీకాంత్ ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెద్ద వీరాభిమాని అని చెప్పవచ్చు. తోటకూర శ్రీకాంత్ సామాన్య కార్యకర్త నుండి జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ గా నామినేట్ అయ్యాడు ఆ పదవికి అతను అహర్నిశలు పాటుపడుతూ ఎన్నో ఎస్సీలకు సంబంధించిన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నాడు విజయం సాధిస్తున్నాడు.

# ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ బిల్లు పై విజయోత్సవ ర్యాలీ...





## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలని అమలుచేస్తుంది. తోటకూర వజ్రెష్ యాదవ్

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:**మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపల్ పరిధిలోని నాగారం చౌరస్తా నుండి దమ్మైగూడ మున్సిపాలిటీ రాజీవగాంధీ విగ్రహం వరకు నాగారం మున్సిపాలిటీ మరియు దమ్మైగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తోటకూర వజ్రెష్ యాదవ్ పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, చెవేళ్ల డిక్లరేషన్ లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్దత,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత కల్పించడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, దమ్మైగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు రామారావు,కీసర మండల్ అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత, నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్, దమ్మైగూడ మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మకు అజయ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, దమ్మైగూడ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి,నాగారం,దమ్మైగూడ మున్సిపాలి టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి,అఖిలేష్,కీసర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్,నాగారం, దమ్మైగూడ మున్సిపాలిటీ,మాజీ కౌన్సిలర్లు, కంటెస్టెంట్ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రె స్,మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్ బీసీ సెల్, మైనారిటీ సెల్ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి సమస్య తీర్చలేని మేడ్చల్ మునిసిపల్ శాఖ...

## 14వ వార్డులో నీటి సమస్య యదేచ్చగా ప్రైవేట్ ట్యాంకర్ల దందా



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ:** మేడ్చల్ మున్సిపాలిటీలో గత కొన్ని రోజుల నుంచి నీటి సమస్య అధికమవుతూనే ఉంది ఎన్నిసార్లు కమిషనర్ నాగిరెడ్డి కి వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోని మున్సిపల్ శాఖ అధికారులు ఇదేందని ప్రశ్నిస్తున్న ప్రజలు ఎండాకాలం ఇంకా నిండకముందే నీటి సమస్యలు ఏర్పడడంతో మేడ్చల్ మున్సిపాలిటీలోని ఉన్న వార్డులు వారిగా ప్రతి వార్డులో నీటి సమస్య ఉంది గడిచిన 10 ఏళ్ల కాలంలో నీటి సమస్య లేదని ప్రస్తుతం ఇప్పుడున్న ప్రభుత్వం పనితీరు వల్ల కరువు ఏర్పడిందని ప్రజలు మండిపడుతున్నారు వేరే గ్రామాలకి వేరే పట్టణాలకి గోదావరి నీళ్లు మిషన్ భగీరథ నీళ్లు వెలుతున్న మేడ్చల్ కు మాత్రం నీళ్లు రావడం లేదు దీనిపైన కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలని మొన్న నాలుగో వాడు నిన్న మూడోవాడు రేపు ఇలా చెప్పుకుంటూ పోతే మేడ్చల్ లో ఉన్న ప్రతి వార్డులోని వారికి సమస్యగా మారిన మిషన్ భగీరథ నీళ్లు ఇదే అదనుగా చేసుకొని ప్రైవేట్ ట్యాంకర్ల దందా, ఇష్టానుసారంగా టాంకర్లు నడిపిస్తూ ప్రజల నుండి అధిక మోతాదులో డబ్బులు వసూలు చేస్తూ వస్తున్నారు నీటిని యదేచ్చగా అమ్ముకుంటున్నారు కానీ మున్సిపల్ శాఖ కమిషనర్ నాగిరెడ్డి మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారూ ఎమ్మెల్యే మల్లారెడ్డి సైతం మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడిన ఫలితం లేకుండా పోయింది ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో మేడ్చల్ ప్రజలు పరిస్థితి ఇలాగే ఉంటే ప్రజలు రోడ్లమీదకి వచ్చి ధర్నా చేసే పరిస్థితి వస్తుందని అధికారులని హెచ్చరిస్తున్న మేడ్చల్ ప్రజలు.

